## పాఠశాలకు మొక్కలు అందించిన మాజీ ఆర్మీ ఉద్యోగి తిరుపతిరావు

**విశాలాంధ్ర - ఆనందపురం :** ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాజీ ఆర్మీ ఉద్యోగి తిరుపతిరావు ఉదారత చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతుగా మొక్కలను బాధ్యతగా పాఠశాలకు అందించడం చాలా ఆనందంగా ఉందని తిరుపతిలో తెలిపారు అందులో భాగంగా పనస ,జామ మొదలగు జాతి మొక్కలను అందించారు. వాటిని పాఠశాల పరిసరాల్లో హెచ్ఎం పట్నాయక్ రామకృష్ణ, స్కూల్ అసిస్టెంట్ ముత్యాల నాయుడు, విద్యార్థులు సమక్షంలో మొక్కలు నాటారు.

# వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

### అరెస్టులతో ప్రభుత్వ తప్పులను ప్రశ్నించడం ఆపలేరు..

### విశాఖ పోలీస్ కమిషనర్‌కు వైసీపీ నేతలు ఫిర్యాదు...

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు ఎత్తివేయాలని, అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తే ప్రభుత్వ తప్పులను ప్రశ్నించడం వైసిపి ఆపదని మాజీ మంత్రి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు శనివారం ఉదయం పోలీస్ కమిషనరేట్‌లో డిసిపి 1 అజిత వేజెండ్ల కి ఫిర్యాదు పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డిపై వ్యతిరేకంగా పెడుతున్న అసభ్యకర, వ్యంగ్య పోస్టులపై డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీమతి అజిత కి ఫిర్యాదు చేయడం జరిగిందని అమర్నాథ్ తెలిపారు. అనంతరం మీడియాతో గుడివాడ అమర్నాథ్ మాజీ మంత్రి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించయని చెప్పిన రోజు నుంచి ఈ క్రమంలో సోషల్ మీడియా కార్యకర్తలపై అరెస్టులు మొదలయ్యాయన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నుంచి ప్రజల దృష్టిని మరల చేయడం కోసం అరెస్టు చేస్తున్నారని, విశాఖ జిల్లాలో ముగ్గురు సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేశారని, ప్రభుత్వ పెద్దలను సంతృప్తి పరచడం కోసం పదేపదే స్టేషన్లు చుట్టూ తిప్పుతున్నారన్నారు. అత్యాచారాలు, హత్యలు చేసిన వారిపై మీ ప్రతాపం చూపించండని, పెట్రోల్ పోసి తగలబెట్టిన వారిపై కేసులు నమోదు చేయండన్నారు. టిడిపి నేతల పైచాచిక ఆనందంతో గీతాంజలి అనే మహిళ మరణించిందని, మహిళలకు అండగా ఉంటామని పవన్ కళ్యాణ్ చెప్పారని, మీ చేతకాని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెడతారా అన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెడుతున్న పోలీసులు టిడిపి కార్యకర్తలపై ఎందుకు కేసులు పెట్టడం లేదన్నారు. ఇచ్చిన కంప్లైంట్ పై కనీసం స్టాంపు వేయలేదు, పెట్టిన సంతకాన్ని కూడా కొట్టివేశారని, టిడిపి కార్యకర్తల్లా పోలీసులు కూడా మారి పోయారా అన్నారు. కూటమి నేతల మోచేతి నీళ్లు తాగుతున్నారా అని ప్రశ్నించారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా సోషల్ మీడియా కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లకు తీసుకు వెళ్తున్నారని, ఇప్పటికే అక్రమ అరెస్టలపై హైకోర్టును ఆశ్రయించామన్నారు. అక్రమ అరెస్టులపై హైకోర్టు తీవ్రంగా స్పందించిందని, కూటమి నేతల అవినీతి, అక్రమాలను బయటికి తీస్తాము. అరెస్టులు చేసినంత మాత్రాన వైఎస్ఆర్సిపి భయపడదన్నారు. తప్పుడు కేసులు పెట్టినంత మాత్రాన ప్రశ్నించడం మానేయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, కుంభ రవి బాబు, మాజీ శాసన సభ్యులు వాసు పల్లి గణేష్ కుమార్, అన్నంరెడ్డి అదీప్ రాజ్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటామురి సతీష్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గొల్లగాని శ్రీనివాస్, నియోజక వర్గ పరిశీలికులు తిప్పలు దేవన్ రెడ్డి, బాణాల శ్రీనివాసరావు, మాల్లి అప్పారావు, రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చందర్, రాష్ట్ర అనుబంధ ఉప అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీ వత్సవ, పెడాడ రమణి కుమారి, కార్పొరేటర్లు స్వాతి దాస్, అనిల్ రాజు, ముప్వల లక్ష్మి, పద్మా రెడ్డి, బిన్ కుమార్ జైన్, మాసి బొగ్గు మెరిసి రాజు, చెన్న జానకిరామ్, గుండపు నాగేశ్వరరావు, రెయ్యి వెంకట్ రమణ, వాణి నానాజీ, పీవీ సురేష్ , బాల లక్ష్మణ్, ఇమ్రాన్, గుడివాడ అనూష లతీష్, ఉరుకుతి రామచంద్ర రావు, తిప్పల వంశి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, జోనల్ విభాగ ఇన్చార్జిలు మారుతి ప్రసాద్, బలిరెడ్డి పద్మావతి, అనుబంధం అధ్యక్షులు అద్దాల కృపా జ్యోతి, బోని శివరామకృష్ణ, అప్పన్న, బోండా ఉమామహేశ్వరరావు, సంకాబత్తుల ప్రసాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు సర్ చార్జీలతో ప్రజలను మోసం చేసిన ఎన్డీయే ప్రభుత్వం : సీపీఐ

**విశాలాంధ్ర - మల్కాపురం :** పెంచిన కరెంటు చార్జీలు అదనపు సర్ చార్జీలు ప్రజలపై మోపి ప్రజలను ఎన్డీఏ ప్రభుత్వం మోసగించడం అన్యా యమని సిపిఐ పారిశ్రామిక ప్రాంతం కార్యదర్శి కాంద్రేకుల సత్య ఆంజనేయ మరియు సహాయ కార్యదర్శి గుడా రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం మల్కాపురం సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమాల పాల్గొని మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచము అని వాగ్దానాలు చేసి అధికారం చేతికించుకున్నారు ఇప్పుడేమో కరెంటు చార్జీలు పెంచి కన్స్యూమర్ చార్జీలని అదనపు చార్జీలని ఏవేవో చార్జీలు పేర్లు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు కరెంట్ బిల్లులు ఆకాశాన్ని అంటుతున్నాయి దళితులకు మూడు యూనిట్లు కరెంటు ఫ్రీ అని చెప్పి దళితులకు అన్యాయం చేసి పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి పెంచిన పెట్రోల్ డీజిల్ కరెంటు చార్జీలు తగ్గించాలని లేని పక్షాన భారత్ కమ్యూనిస్టు పార్టీ తరపున మరిన్ని ఆందోళన చేపట్టాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు టీ కామేశ్వరరావు, వై కనకేశ్వరరావు, టీ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ స్కీమ్ పనులు పరిశీలించిన కలెక్టర్ హరీంద్ర ప్రసాద్

**విశాలాంధ్ర - సింహాచలం :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం లో జరుగుతున్న ప్రసాద్ స్కీమ్ పనులు జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ పరిశీలించారు. రూ.54 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం కార్య నిర్వహణాధికారి త్రినాధరావు, దేవస్థానం ఇంజనీరింగ్ బృందం, టూరిజం శాఖ ఈ ఈ రమణ బృందం ప్రణాళిక కలెక్టర్‌కు చూపించి వివరించారు. తొలుత కలెక్టర్ కొండ క్రింద స్వామివారి వరాహ పుష్కరిణి, తొలిపావంచా, రెండవ ఘాట్ రోడ్, మార్గ మధ్యలో వ్యూ పాయింట్, కొండపైన షాపింగ్ కాంప్లెక్స్, క్యూ కాంప్లెక్స్ తదితర పనులు పరిశీలించారు. అయితే మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా లేని కొన్ని నిర్మాణాలు వాటి ప్రదేశాలు మార్చి వేసి ఇతర ప్రదేశంలో కట్టడంపై భవిష్యత్ లో ట్రాఫిక్ సమస్య తలెత్తవచ్చు అని కొంత మంది సిబ్బంది అనుకుంటున్నారు. ఇప్పటికే సెలవు రోజు, శనివారం, ఆదివారం రోజుల్లో వాహన చోదకులు, భక్తులు నానా అవస్థలు పడుతున్న సంగతి పాఠకులకు విదితమే. ఇక రానున్న స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం, చందనోత్సవం, గిరి ప్రదక్షిణ ఉత్సవాలకు ట్రాఫిక్ చెప్పనవసరం లేదు. గత ఏడాది ఎన్నికల కోడ్ ఉండటంతో చందనోత్సవం ఆహా, ఓహో బాగా జరిపించాం అని జిల్లా యంత్రాంగం అన్న సంగతి పాఠకులకు విదితమే. 2025 ఏప్రిల్‌లో జరుగనున్న సింహాద్రి నాధుని నిజరూప దర్శనం (చందనోత్సవం) ఏ విధంగా సక్సెస్ అవ్వాలని ప్రణాళికలు చేస్తున్నారో చూడాల్సిందే.

## నూతన అదనపు రైల్వే డిఆర్ఎంగా శాంతారామ్ బాధ్యతలు స్వీకరణ

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** వాల్తేరు డివిజన్ నూతన అదనపు డిఆర్ఎం ఇన్చార్జిగా ఈ శాంతారామ్ బాధ్యతలు స్వీకరించారు. 2004 ఐఆర్ఎస్ ఈ అధికారిగా ఎంపికైన శాంతారాం సివిల్ ఇంజనీరింగ్ జేఎన్టీయూలో చేయగా, ఎంబీఏ ఆంధ్ర యూనివర్సిటీలో చేశారు. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలో విశేష అనుభవం కలిగిన ఆయనకు అదనపు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టారు. గొప్ప, వైవిధ్యమైన అనుభవాన్ని కలిగి ఉండటంతో పాటు అనేక ముఖ్యమైన ట్రాక్‌లలో పాల్గొన్నారు. నిర్వహణ నిర్మాణ ప్రాజెక్టులు వివిధ విభాగాల్లో పనిచేశారు. సౌత్ ఈస్టర్న్‌లో బహుళ కీలక పాత్రలు పోషించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే అతని నైపుణ్యం ప్రాజెక్ట్‌ను విస్తరించింది. నిర్వహణ, రైల్వే కార్యకలాపాలు మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారు. భారతదేశంలో తన అనుభవంతో పాటు శాంతారామ్ విదేశాల్లో కూడా పనిచేశారు. అతను ఉన్న మలేషియాలో రైల్వే ప్రాజెక్టులు (రైల్ ఇండియా) ద్వారా నియమించబడ్డారు. సాంకేతిక, ఆర్థిక సేవలు అందించారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (ఇంజనీరింగ్) వద్ద సికింద్రాబాద్ సీనియర్ డివిజనల్‌గా, విజయవాడలో ఇంజనీర్ (కోఆర్డినేషన్) లో దక్షిణ మధ్య రైల్వే డివిజన్‌లో ఆయన సేవలను గుర్తించి రైల్వే విశాఖపట్నం కేంద్రంగా వాల్తేరు డివిజన్ ఏడిఆర్ంగా నియమించింది.

# ఇన్నోవేటివ్ నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు

### తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్‌ల సదస్సులో హెచ్.ఆర్‌లు అభిప్రాయం

**విశాలాంధ్ర - భీమిలి :** భీమిలి మండలం తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో వైజాగ్ రీజియన్‌కు చెందిన వివిధ పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సు ప్రారంభమైంది. మొత్తం 07 కంపెనీలు ( ప్రో - విజిల్, డబ్ల్యు ఎన్.ఎస్, మౌరి టెక్. ఫెనోమ్యూపిల్ , కాగ్నైజెన్ మరియు ఇతర కంపెనీ లు ) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంస్థల ప్రతినిధులతో జ్యోతి ప్రజ్వలన చేసిన తరువాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక రంగాలలో ఉద్యోగ అవకాశములు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నాయి, ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా వాటిని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసము శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూన్నామన్నారు. ఇటువంటి మరెన్నో పారిశ్రామిక సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు కల్పనే లక్ష్యం అని హితవు పలికారు. ఈ కార్యక్రమములో ఫెనోమ్యూపిల్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, శ్రీనివాస పిండి, విశాఖపట్నం ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగం పొందాలని కోరుకుంటుందని, వాటిని పొందెందుకు ప్రతి ఒక్కరు మారుతున్న పరిస్థితులను బట్టి నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని అలాగే ప్రస్తుత ప్రపంచం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వైపు ఎక్కువ ఉద్యోగ అవకాశములు కలిగి ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని అభిప్రాయం వ్యక్తము చేసారు. ప్రస్తుతం మార్కెట్ లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇన్నోవేషన్స్ ఎక్కువుగా ఉంది. అలాగే డేటా సైన్స్, బేసిక్ జావా, అడ్వాన్సుడ్ జావా, కోర్ జావా మరియు అనలిటికల్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చౌరాసియా రామ్ నారాయణ, ఏ.వి.పి టాలెంట్ అక్విజిషన్, డబ్ల్యు ఎన్ఎస్ మా ట్లాడుతూ బేసిక్ స్కిల్స్, టైమ్ మానెజ్మెంట్, సాఫ్ట్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని యువతి, యువకులును ఉద్దేశించి ఉపదేశించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు కల్పించాలనే లక్ష్యముతో, ఉద్యగ నియామకానికి ఎలా సన్నద్ధం కావాలో విద్యార్థులకు తెలియపరిచారు. శుభశ్రీ మహాపాత్ర, హెచ్.ఆర్ జెనెరలిస్ట్, కాగ్నైజెన్, విశాఖపట్నం మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్, పాజిటివ్ మైండ్ సెట్ కలిగి ఉండాలని, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, ఫార్మసీ రంగములో ఉద్యోగ అవకాశములు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు దిశానిర్దేశము చేశారు. కిషోర్ దాసరి, వైస్ ప్రెసిడెంట్ ( వైజాగ్ రీజియన్) ది ఐటిఏఏపి లొకేషన్ హెడ్ మాట్లాడుతూ విద్యార్థులకు వర్క్ డెడికేషన్, మంచి ఆటిట్యూడ్ కలిగి ఉండాలని, టైమ్ యుటిలైజెషన్ ముఖ్యమని చెప్పారు. సి.సి. టివి కెమెరాస్ యొక్క సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ప్రొగ్రాముపై ఉద్యోగ అవకాశములు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి ఉద్యోగ అవకాశములు పొందగలరని విద్యార్థులకు ఈ సదస్సులో వివరించారు. హెచ్.ఆర్. లీడ్ మౌరి టెక్, పుణ్యాల్మంతుల్ నరేష్ గారు విద్యార్థులను ఉద్దేశించి హెచ్.టీ.ఎమ్.ఎల్, జావా, డాట్ నెట్ పై నైపుణ్యము పెంచుకోవాలని, పాజిటివ్ థింకింగ్ ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా.బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ.చంద్రశేఖర్ , అవంతి, నర్సీపట్నం ప్రిన్సిపాల్ సి.పి.వి.జె. మోహన్ రావు, ప్లేసెమెంట్ అధికారులు శ్రీనివాసరావు, రూప్ సుందర్, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

**విశాలాంధ్ర - సింహాచలం :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేష్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. కార్యనిర్వహణాధికారి త్రినాధరావు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు జి.శ్రీనివాసాచార్యులు అర్చక స్వాములు, వేదపండితులు పూర్ణకుంభంతో ఆహ్వా నించారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలిం గనం చేసుకుని, బేడా ప్రదక్షిణ చేశారు. స్వామి వారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఈ ఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు

**విశాలాంధ్ర - కూర్మన్నపాలెం :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో కణితి జిల్లా ప్రాథమిక పాఠశాలలో అండర్ - 14 బాల బాలికల రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు ఘనంగా శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈవో ప్రేమ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి 87వవార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని ట్రోఫీలను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు వచ్చారని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాల్గొనే ఆటలో మంచి ప్రతిభ కనపరచాలని ఇంత మంచి కార్యక్రమం మన విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో సిహెచ్ రవీంద్రబాబు, ఎంఈవో సునీత, హెడ్ మాస్టర్ సూర్య ప్రకాష్, మన్నాజీ, నారాయణరావు, ఉపాధ్యాయులు, కోచ్చులు, క్రీడాకారులు, స్కూల్ పిల్లలు మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

### అడవివరం గురుకుల పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్...

### సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలన, ఉత్తమ విద్యార్థులకు అవార్డులు, ధృవీకరణ పత్రాల బహూకరణ..

**విశాలాంధ్ర - సింహాచలం :** విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని, దానికి గల కసరత్తును చేయాలని గురుకుల పాఠశాల బోధకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. విద్యార్థుల తప్పొప్పులను సరిదిద్ది వారిని మంచి మార్గంలో పయనింప జేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని, అనుక్షణం వారిని కంటికిరెప్పలా చూసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం అడవివరం ఎస్సీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను ఆసాంతం ఆసక్తిగా చూసిన కలెక్టర్.. ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. తప్పులను సరిదిద్దాలని, మనసుతో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొక్కుబడిగా పని చేయొద్దని, అంకితభావంతో బోధన చేయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని హితవు పలికారు. అనంతరం అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించిన ఆయన నిర్వాహకులను, విద్యార్థులను అభినందించారు. డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిని ఆరుగురు విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ క్రమంలో పాఠశాల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని, విద్యార్థుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ రూపవతి, ఇతర బోధకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య రంగానికి కేటాయింపులు పెంచాలి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు

**విశాలాంధ్ర - పెందుర్తి :** రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి కేటాయింపులు జిడిపిలో రెండు శాతం కంటే తక్కువగా ఉన్నాయని, వాటిని కనీసం ఆరు శాతానికి పెంచాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఓబీసీ డిపార్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన లేఖ రాసారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వైద్య ఖర్చుల భారం తగ్గించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంపు సాధ్యమౌతుందన్నారు. మెరుగైన ఆరోగ్యం వలన కార్మిక శక్తి విస్తరిస్తుందని, తద్వారా ఉత్పాదకతను పెంచడంతో ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గత శతాబ్దంలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో సుమారు మూడోవంతు ఆర్థికాభివృద్ధికి మెరుగైన ఆరోగ్యమే కారణమని ఆర్థిక శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని, ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం వల్ల రాష్ట్రానికి ఆరోగ్యకరమైన సుసంపన్నమైన భవిష్యత్తును సృష్టించవచ్చునని మూల వెంకటరావు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిలు ఆందోళనకరంగా, ఐదేళ్లలోపు పిల్లలు, మహిళల్లో రక్తహీనతలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. శిశుమరణాలు రేటు,మాతృ మరణాలు రేటు,ఐదేళ్లలోపు పిల్లలు మరణాలు దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. విశాఖ విమ్స్ ఆసుపత్రిని హైదరాబాదు నిమ్స్ స్థాయికి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఇంగ్లాండ్, చైనా, కెనడా, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలు తమ పౌరులకు అందిస్తున్న ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించాలని కోరారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర - తగరపువలస :** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్థాపించి 74 వసంతాలు పూర్తి చేసుకుని 75వ వసంతం లోకి అడుగు పెట్టిన సందర్భంగా జాతీయ అవగాహన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం నాడు స్కౌట్స్ అండ్ గైడ్సుకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటితూరు స్కౌట్స్ విద్యార్థులు సైకిల్ ర్యాలీ మరియు నడుస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు స్కౌట్ పట్ల అవగాహన కల్పిస్తూ మీ పిల్లలను స్కౌట్లో జాయిన్ చేయవలసిందిగా గ్రామ పురవీధుల్లో క్యాంపెయిన్ చేయడం జరిగినదని పాఠశాల స్కౌట్ ఉపాధ్యాయులు టి.ఎస్.వి.ప్రసాదరావు తెలిపారు. పాఠశాల ఆవరణలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ స్కౌట్లో జాయిన్ అయితే విద్యార్థులకు చాలా ఉపయోగకరమని ఈ రోజుల్లో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటీ, నీటు, అలాగే రైల్వేస్‌లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి నటు వంటి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్కౌట్ విద్యార్థులకు ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తుందని అదే విధంగా స్కౌట్‌లో ఉన్నటు వంటి విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల, దేశభక్తి, అలవాడతాయని, పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి స్కౌట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కళ్ళు సైనికులను ఆదర్శంగా చేసుకొని దేశం కోసం, మరియు సమాజ సేవ కోసం స్కౌట్ విద్యార్థులు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన స్కౌట్ విద్యార్థులు 25 మంది యూనిఫామ్ ధరించి పురవీధుల్లో నినాదాలు చేస్తూ తిరుగుతూ అవగాహన కల్పించారు.

## మహారాష్ట్ర ఎన్నికల కో ఆర్డినేటర్‌గా జీఏ నారాయణరావు

**విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ :** త్వరలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కోఆర్డినేటర్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీఏ నారాయణరావును ఏఐసీసీ నియమించింది. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉత్తరాంధ్ర ఏజెన్సీ జిల్లాల ఇన్చార్జిగా వ్యవహరించిన నారాయణరావుకు ఏఐసిసి కమిటీల్లో పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుత ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏఐసిసి సమర్థవంతమైన యువ నాయకులను ఆయా రాష్ట్రాల నుంచి నియమించి తద్వారా ఎన్నికల్లో మంచి ఫలితాలను రాబట్టాలని భావించింది. మహారాష్ట్రలో తెలుగు వాళ్ళు ఎక్కువగా ఉన్న కొల్హాపూర్ జిల్లాలో కొన్ని నియోజకవర్గాలు బాధ్యతలు కూడా అప్ప చెప్పింది. ఇంతటి మంచి బాధ్యతలను తనకి అప్పగించినందుకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీకి, భారతదేశ యువనేత రాహుల్ గాంధీ, జాతీయ నాయకులు కేసి వేణుగోపాల్, మాజీ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ లకు, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు నారాయణరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నామినేటెడ్ పదవుల కోలాహలం...

### ఆశావహులకు దక్కని చోటు...

### తెలుగు తమ్ముళ్లలో తీవ్ర అసమ్మతి...

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం శనివారం రెండో విడత 59 మంది కి నామినేటెడ్ పదవుల పంపకాలు చేపట్టింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో పలువురికి నామినేటెడ్ పదవులు వరించాయి. వీఎంఆర్డీఏ చైర్మన్ గా ప్రణవ్ గోపాల్‌కు పదవి దక్కింది. అనేకమంది సీనియర్ నేతలు, టికెట్లు దక్కని వారంతా వీఎంఆర్‌డిఏ చైర్మన్ పదవి కోసం ఎదురుచూశారు. మరోపక్క జనసేన, బిజెపి పార్టీల నేతలు కూడా వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని ఆశించారు. వీఎంఆర్డీఏ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం ప్రణవ గోపాల్ నియామకంతో ఆశపడ్డ నేతలకు నిరాశ మిగిలింది. వీఎంఆర్డీఏ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి కూడా తీవ్ర పోటీ పడ్డారు. భీమిలిలో టిక్కెట్ ఆశించి బంగపడ్డ టీడీపి సీనియర్ నేత కోరాడ రాజబాబు కూడా వీఎంఆర్డీఏ చైర్మన్ పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అటు జనసేనలో కోనా తాతారావు, పసుపులేటి ఉషా కిరణ్, వంటి నేతలు కూడా వీఎమ్ఆర్డీఏ చైర్మన్ కోసం ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.సురేంద్ర, కొప్పుల వెలమ ఛైర్మన్ పి వి జీ కుమార్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగే శ్వరరావు, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని నియమించారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ గా దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్ నియ మించగా, జీసీసీ చైర్మన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను నియమించారు. ఈ పదవులకు కూడా అనేకమంది వివిధ నియోజక వర్గాల్లో టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఆశావహుల్లో ఉన్న ప్పటికీ వారికి దక్కలేదు. దీంతో కూటమి పార్టీల నేతల్లో తీవ్ర అసమ్మతి జ్వాలలు చెలరేగాయి.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ :** విశాలాక్షినగర్ పరిధి బీవీకే పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీ లించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం బీవీకే పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ కల్పించిన వసతుల గురించి ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. పోలింగ్ నమోదు, ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా అక్కడ ఉండాల్సిన సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఓటర్ల జాబితా విడుదల చేసిన నేపథ్యంలో కొత్తగా ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించిన విషయం అందరికీ విధితమే. అందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల నమోదు, ఇతర అంశాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, ఎలక్షన్ విభాగం అధికారులు, బీఎల్వోలు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఎం పార్టీ రెండో రోజు ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర - భీమిలి : నవంబరు 8 నుండి 15 వరకు ప్రచార కార్యక్రమాల కొనసాగింపుగా! జీవీఎంసీ ఒకటో వార్డు లో ప్రచార కార్యక్రమం జరి గింది! ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు రవ్వ నర్సింగరావు ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని రాష్ట్రంలో మహిళలు చిన్నారులపై అత్యాచారాలు ఘోరాలు పెరిగిపోయాయని! లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపుతప్పుతోందని! సూపర్ సిక్స్ తొందరగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని వారన్నారు! దేశంలో రాష్ట్రంలో కార్మిక చట్టాలు అమలు జరగడం లేదని! కనీస వేతనాలు అమలు జరగడం లేదని! స్కీం వర్కర్లపై వేధింపులు ఎక్కువయ్యాయని! తక్షణమే పై సమస్యలన్నీ పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ! డిమాండ్స్ నిత్యవసర సరుకులు ధరలు డీజిల్ పెట్రోల్ విద్యుత్ చార్జీలు తగ్గించాలి! విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలి! సొంత గనులు కేటాయించాలి! మహిళలు చిన్నారులపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు వేధింపులు వివక్షతలు అరికట్టాలి రక్షణ చట్టాలు తీసుకొని రావాలి! కార్మికులకు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా కనీస వేతనం 26,000 చెల్లించాలి! ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దు! ఆస్తి విలువ ఆధారంగా తీసుకొచ్చిన ఆస్తి పన్ను విధానాన్ని రద్దు చేయాలి! 15% ఆస్తి పన్ను పెంచే చర్యలు ఉపసంహరించుకోవాలి! సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి! తల్లికి వందనం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఒంటివాటిని వెంటనే అమలు చేయాలి! భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పై సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని! కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు రవ్వ నర్సింగరావు ఎస్ అప్పలనాయుడు వాళ్ల నాగరాజు సూర్యారావు రీస్ నరసింగరావ మగడా ఈశ్వరరావు కర్రి రాము జీర్ సత్యారావు పాల్గొన్నారు.

## నగరంలోనే గంజాయి పంట మొక్కలు ప్రత్యక్షం...

### కేజీహెచ్ కొండపై గంజాయి సాగు పై పోలీసులు కేసు నమోదు...

### పలువురు యువకులను అదుపులోకి తీసుకొని విచారణ...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గంజాయి పంటకు ఉమ్మడి విశాఖ జిల్లా అడ్డగా మారింది. గంజాయి స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. ఏకంగా విశాఖ నడిబొడ్డున గంజాయి సాగు చేయడం కలకలం రేపుతోంది. కేజీహెచ్ కొండపై బాలికల వసతిగృహం వెనుక ఉన్న కొండపై పలువురు స్మగ్లర్లు గంజాయి పండిస్తున్నారు. ఏడాదిన్నరకాలంగా స్మగ్లర్లు కొండపై గంజాయి పండిస్తున్నారు. నేవీ పరిధిలో ఉన్న ప్రాంతంలో గంజాయి సాగు చేయడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి సంబంధించి పలువురు యువకులను విశాఖ వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీ స్థాయిలో గంజాయిని సాగు చేస్తున్నారని, దీనికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీని వెనక ఎవరున్నారనే దానిపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. ఒక ముఠాగా ఏర్పడి గంజాయి సాగు చేస్తున్నారా, లేదా ఆకతాయితనంగా చేస్తున్నారా అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. దేశంలోనే గంజాయి సాగుకు విశాఖ ఏజెన్సీ అడ్డాగా మారిన నేపథ్యంలో ఇప్పుడు మహానగరంలోనే గంజాయి పంట మొక్కలు ప్రత్యక్షం కావడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది. విశాఖలో అనేక ప్రాంతాల్లో గంజాయి మత్తులో యువత, విద్యార్థులు చిత్తవుతున్నారు.

## జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి : జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలు పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో రెండు రోజులు కార్యక్రమాలు దిగ్విజయంగా ప్రారంభమైనవి. సభ ప్రారంభం ముందు జాతీయ జెండాను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తదుపరి జనవిజ్ఞాన వేదిక పతా కాన్ని రాష్ట్ర అధ్యక్షులు గేయానంద్ ఆవిష్క రించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. నియోజకవర్గంలో సైన్స్ సంబరాలు జరగడం ఆనందకర విషయమని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి హాజరైన ప్రతి విద్యార్థి సైన్స్ అభివృద్ధి కోసం కృష్ చేయాలని ఆయన అన్నారు ఈ సంబరాలు జయప్రదానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ అధ్యక్షత వహించారు. ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థుల్లో అలవాటు చేస్తూ, సైన్స్ పట్ల ఆకాంక్షను కల్పి కల్పించడం కోసమే చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్రశేఖర్ మొత్తం కార్యక్రమాల్ని పర్యవేక్షించారు. ఈ సభలో ఇంకా ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ యం.వి. ఎస్.శర్మ, ఎన్ ఎస్టీఎల్ టెక్నికల్ డైరెక్టర్ జీవి మనోజ్ కుమార్, సైంటిస్ట్ విజయకుమార్, చెకుముకి ప్రత్యేక పూర్వ సంపాదకులు, వరంగల్ ఎనిఐటి ప్రొఫెసర్ ఏ.రామచంద్రయ్య, రాష్ట్ర సమతా పూర్వపు కన్వీనర్ రాధారాణి, ఫిషరీస్ డిపార్ట్మెంట్ శాస్త్రవేత్త విజయ కుమారన్, డా.పద్మ, సమతా రాష్ట్ర కన్వీనర్ నిర్మల ప్రసంగించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు, చెకుముకి కన్వీనర్ కేఎమ్ఎమ్ఆర్. ప్రసాద్, మురళీధర్, త్రిమూర్తులు, కే.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. 'అనంతరం మీట్ ది సైంటిస్ట్ కార్యక్రమంలో హాజరైన విద్యార్థులు ముగ్గురు సైంటిస్ట్లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా హాజరైన విద్యార్థులు, టీచర్లు అందరూ కలిసి ఆర్కే బీచ్ లో ఉన్న సబ్మెరిన్ మరియు ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం తిలకించుటకు ఫీల్డ్ ట్రిప్ కు వెళ్లారు. ఆదివారం విద్యార్థులకు చెకుముకి రాత పరీక్ష, ప్రాక్టికల్ పరీక్ష, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## బర్ధన్నగర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించండి

### ఎమ్మెల్యే పంచకర్లకు విన్నవించిన సీపీఐ నాయకులు శ్రీనివాసరావు, రాంబాబు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు పరిదిలో సుజాతానగర్ శివారు ప్రాంతమైన బర్ధన్ నగర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు సమితి సభ్యులు వై.రాంబాబు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు విన్నవించారు. ఆ కాలనీలో 120 కుటుంబాలు రేకుల షెడ్డు, తాటాకు ఇళ్లు నిర్మించుకొని భవన నిర్మాణ రంగ, ఇంటి పనుల చేసే కార్మికులు నివసిస్తున్నారు, వారిలో కొందరు జీవారిలోకి ఇంటిపన్నులు కూడా చెల్లిస్తున్నారనీ అయితే విద్యుత్తు సౌకర్యం లేకపోవటం వలన పిల్లల చదువులకు ఆటంకం కలుగుతుందని స్థానిక కార్పొరేటర్ కూడా పట్టించుకోవటం లేదు అని వివరించారు మీ హయాంలో అయిన మా జీవితాల్లో వెలుగులు నింపాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుని పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కలసి వినతి పత్రం సమర్పిస్తూ ఆవేదన వెలిబుచ్చారు. సదరు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంభందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నీ కలిసిన వారిలో బర్ధన్ నగర్ వాసులు అరుణ,అనురాధ, జగదాంబ, దమయంతి, మిన్నరావు తదితరులు ఉన్నారు.

## చెత్త కుప్పల మధ్యలో విద్యార్థుల హాస్టల్ గృహం

### పట్టించుకోని యజమాన్యం

విశాలాంధ్ర - అనందపురం : భీమిలి క్రాస్ రోడ్ వద్ద చైతన్య హాస్టల్ ప్రక్కనే చుట్టూ చెత్త నిత్యం దర్శనమిస్తుంది నేషనల్ హైవే ప్రయాణికులకు చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులకు చెత్తాచెదారం తీవ్రమైన కంపుతో ఇబ్బందులు గురిచేస్తుంది. చాలావరకు ఇచ్చేత్తంతా కూడా చైతన్య హాస్టల్ నుంచి వస్తుందని స్థానికులు చెప్తున్నారు. చెత్త అక్కడ పేరుకుపోయి ఉండటం వల్ల పందులు నిత్యం సంచారం చేయడం వలన, కీటకాలు చేరి వ్యాధులు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చైతన్య కళాశాల యజమాన్యం చొరవ తీసుకొని చెత్తను అక్కడి నుంచి క్లియర్ చేసి సరైన మార్గాన్ని అన్వేషించాలని స్థానికులు కోరుచున్నారు.

## ఘనంగా ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : నగరంలోని ప్రెసిడెన్షియల్ స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జెనిసిస్ పేరుతో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంపీ శ్రీభరత్ పాల్గొని "స్పేస్ ల్యాబ్ ఆవిష్కరించారు. గౌరవ అతిధులుగా డిఆర్డిఓ మాజీ డైరెక్టర్ దేబాసిష్ చక్రవర్తి, టీంపనీ స్కూల్ డైరెక్టర్ వందన ఆనంద్ అబ్రహం, ప్రత్యేక అతిధిగా క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ క్రికెటర్ పాల్గొని ప్రసంగించారు. వేదిక పైన ప్రెసిడెన్షియల్ స్కూల్ మాసపత్రిక నవంబర్ సంచిక ఆవిష్కరించారు. ప్రెసిడెన్షియల్ విద్యార్థులు రచించిన మరియు సంకలనం చేసిన గద్యాలు, కవితలు మరియు కళల గుర్తించి సంపాదకీయ బృందాన్ని సత్కరించారు. విద్యా , సాంస్కృతిక రంగాలలో కో-కరిక్యులర్ కార్యక్రమాలలో విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తించి ప్రముఖులు ప్రశంసించారు.

## కాలుష్యంతో ఊపిరి తీసుకోలేక ఇక్కట్లు

విశాలాంధ్ర - మల్కాపురం : కాలుష్యంతో ఊపిరి తీసుకోలేక ఇక్కట్ల పాలయ్యామని మొలగాడ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆ ప్రాంతానికి చెందిన శ్రీ జై గణేష్ సేవాసమితి అధ్యక్షులు నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై పొల్యూషన్ లోడ్ అధికారులకు గత రాత్రి శుక్రవారం తెలపడంతో వారు హుటాహుటిన గ్రామానికి చేరుకున కాలుష్యంపై కాలుష్యం అంతరాలతో పరీక్షించారని అయితే వారు ఎటువంటి సమాధానం తెలుపలేదని సమీపంలోని పరిశ్రమంలో వల్ల తమకు నిత్యం చలికాలంలో ఎటువంటి సమస్య ఎదురు అవుతుందన దీనిపై పలుమార్లు పరిశ్రమల యాజ మాన్యానికి అధికారులకు తెలిపినప్పటికీ అప్పటి కప్పుడు చర్యలు చేపట్టి గల యదాస్థితి అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై ఇప్పటికైనా అధికారం సృష్టించాలన ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిశ్రమలపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను రక్షణ కల్పించాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - సాగర్నగర్ : 8వ వార్డు ఎండడలో గల వార్డు ఆఫీసు నందువిజయవాడ వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేయుటకు జీవీఎంసీ నుండి వెళ్లిన పారిశుధ్య కార్మికుల్లకు ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం వీరి సేవలను గుర్తించి జీవీఎంసీ కమిషనర్ వారు మగ కార్మికులకు రెండు జతల బట్టలు, ఆడ కార్మికులకు రెండు చీరలు వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు గారి చేతుల మీదుగా పంపిణీ చేసినాము. ఈ యొక్క కార్యక్రమం లో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి నరేష్కుమార్, జోన్2 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ కిషోర్కుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్ రాజు, వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రవి, వార్డు సూపర్వైజర్స్ మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భాస్కర్ విద్యానికేతన్లో పండ్ల దినోత్సవం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఈరోజు 70వ వార్డు చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో పండ్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరెస్పాండెంట్ పి రమాదేవి మాట్లాడుతూ మనం తినే ఆహారం లో పండ్లు ఆరోగ్యానికి చాలా ముఖ్యమని ప్రతీ ఒక్కరు ప్రతీరోజు కనీసం ఒక పండు అయినా తినాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 1,2వ తరగతి విద్యార్థులు ఆపిల్, ఆరంజి, అరటిపండు, సీతాఫలం, మామిడి, బొప్పాయి, జామ, నారింజ తదితర పండ్ల ఆకృతులు, పెయింటింగ్ లతో విచ్చేసి వాటి కోసం వివరించారు. బాగా ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం పాఠశాల సిబ్బంది స్వాతి, శిరీష, బాలమేరీ, సునీతల ఆధ్యర్యంలో నిర్వహించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కథా రచనలో కారా మాస్టర్కి సాటి లేరు..

### ఘనంగా కాళీపట్నం రామారావు శత జయంతి ఉత్సవ సదస్సులో పలువురు వక్తలు...

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రైటర్స్ అకాడమీ, సాహిత్య అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కథా రచయిత కాళీ పట్నం రామారావు శత జయంత్యుత్సవ సదస్సు ఘనంగా నిర్వ హించారు. ముందుగా రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి.రమణమూర్తి, వివినమూర్తి, సి.మృణాళిని, కె.శ్రీనివాసరావు, మస్తాన్రెడ్డి తదితరులు కాళీపట్నం రామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. తెలుగు సలహా మండలి కన్వీనర్ సి.మృణాళిని అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ముందుగా కాళీపట్నం రామారావు మోనోగ్రాఫ్ను ఆవిష్కరించారు. దాబా గార్డెన్స్, అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన సదస్సులో సుప్రసిద్ధ రచయిత వి విమన మూర్తి కీలక ఉపన్యాసం చేస్తూ పతాంజలి, హరినాథ్, తనకు కారాతో ఉన్న ఆనాటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కారాకు పల్లెటూరు గ్రామాలు అంటే ఇష్టం అని, వాస్తవిక ప్రపంచం కనిపిస్తుందని అభిప్రాయపడేవారన్నారు. నగరంలోను, పల్లె గ్రామాల్లోను తేడాను కారా మాస్టర్ పరిశీలించే వారని తెలిపారు. కారా దృష్టిలో రుణ భావన, రుణ విధానం తేడాను ఆయన వివరించారు. ఏ వస్తువు ఎవరి దగ్గరికి వచ్చిన అందులో శ్రమ ఉంటుందని రామారావు చెప్పేవారని తెలిపారు. కథా నిలయం, యజ్ఞానికి ఉన్న తేడాను రామరావు విశ్లేషణ చేసేవారన్నారు. సాంప్రదాయక విధానాలలోని తేడాలను కూడ పరిశీలించి రచనలు చేశారన్నారు. రచయిత బాధ్యతగా ఉండాలని కారా భావించే వారని స్పష్టం చేశారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాళీపట్నం రామారావు సాహిత్యంలో కథలు, పాటలు, కవితలు అన్నీ ఉంటాయన్నారు. కథా రచయిత కాళీపట్నం రామారావు శత జయంత్యుత్సవ సదస్సులో ఆయన స్వాగతోపన్యాసం చేశారు. కథలు చెప్పడం మానవ చరిత్రలో భాగమని, అదే రామారావు పాటించారన్నారు. విద్యార్థి దశనుండే కథలు రాయడం ప్రారంభించారని గుర్తు చేశారు. కథలు, పాటలు, కవితలు ఈ మూడిరటిలో రామారావు ప్రావీణ్యం సాధించారన్నారు. సమకాలీన రచయితలకు ఆయన సుపరిచితులన్నారు. మూఢ నమ్మకాలను ఆసరా చేసుకొని పేదలను ఏ విధంగా దోచుకుంటున్నారో తన రచనలలో వెల్లడిరచిన వారిలో గురజాడ తర్వాత రామారావు అని చెప్పవచ్చన్నారు. 1970 నాటికి రామారావు సాహిత్యం యజ్ఞం కథ పండితులను, ప్రజలను ఓకే రకంగా ప్రభావితం చేసిందన్నారు. యజ్ఞం కథ సినిమాగా కూడా వచ్చిందని గుర్తుచేశారు. సామాన్య ప్రజల కష్టనష్టాలు గుర్తించి సామాజిక సాహిత్యం ద్వారా సమాజానికి మేలు చేయాలని భావించాలన్నారు. జీవితాంతం వారు ప్రజా ప్రయోజనాల కోసం రచనలు చేశారన్నారు. భారతదేశంలో కథల కోసం కాళీపట్నం రామారావు లాగా ఎవరూ కృషి చేయాలేదని కొనియాడారు. యువ రచయితలకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. నేటితరం రచయితలు ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమం కోసం కథల రాయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అన్నారు. రచయితగా తెలుగు రచయితలలో బాధ్యత తెలిసిన కథకుడు కాళీపట్నం రామారావు అని తెలుగు సలహా మండలి కన్వీనర్ సి.మృణాళిని తెలిపారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ ఎంతోమంది కథలు రాసినవారు ఉన్నారని, కారా మాస్టారు అని పేరు ఆయనకే ఉందన్నారు. పరిశీలన, వ్యక్తిత్వ, సాహిత్యం లోను కారా అధ్యాయనం ఉందని నిజమైన అధ్యాయన పరుడన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఆయన ఎవరు రాయని విధంగా రాసి ప్రభావితం చేశారని కొనియాడారు. ఇటువంటి రచయితలు తెలుగులో చాలా తక్కువ మంది ఉన్నారన్నారు. సమాజంలోని ప్రవృత్తులను ఆయన పాత్రలుగా మలిచారన్నారు. తాజ్ మహల్ అందంగా ఉంటుందా, ఆనకట్ట అందంగా ఉంటుందా అని అడిగితే, తనకు ఆనకట్ట ప్రయోజన సౌందర్యం అని కారా అన్నారని తెలిపారు. కొడవటిగంటికి ఆనకట్ట, రావి శాస్త్రికి తాజ్ మహల్, ఆనకట్ట రెండు కనిపిస్తాయని పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులకు ఆధునిక మాస్టర్ కారా అన్నారు.

## మాల మహానాడు పేరు చెప్పుకుంటున్న స్వార్థ ఎస్సీ నాయకులను నమ్మొద్దు

### మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మాల మహానాడు పేరు చెప్పుకుంటున్న కొంతమంది స్వార్థ ఎస్సీ నాయకులను నమ్మొద్దని మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సంస్థ పేరు చెప్పుకొని కొంతమంది స్వార్థపర ఎస్సీ నాయకులు రాజకీయ పార్టీలతో చేతులు కలిపి మాల మహానాడును ముక్కలు చింపిన విస్తరిగా చేశారన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ప్రకటించుకుని ఎస్సీల సంక్షేమం కోసం ఏదో చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారని ఎస్సీలు ఇటువంటి వారిని నమ్మవద్దన్నారు. తాను విశాఖలో 19 సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్గా పనిచేసి దళితులకు జరుగుతున్న దాడులపై నిరసిస్తూ దళిత జాతికి సేవ చేయ్యాలన్న దృక్పథంతో 1994లో ఉద్యోగానికి రాజీనామా చేసి, 1995లో విశాఖ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పని చేయడం జరిగిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ నిర్ణయం చేసే ఆలోచన చేయడంతో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ హైదరాబాదు నిజాం కాలేజ్ గ్రౌండ్ లో మొదలైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చేరనని తెలిపారు. ఉత్తరాంధ్ర స్థాయిలో మాల మహానాడు స్థాపించి మల్లవరపు అర్జున్ రావు అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా తాను అనేక ఉద్యమాలు చేశామని తెలిపారు. కలెక్టరేట్ ముట్టడి, రైల్వే రోకో, 1996లో సీఎం చంద్రబాబుకు ఆనందపురం జంక్షన్ లో కాన్వాయ్ ఆపి ఎస్సీ వర్గీకరణ మూలంగా జరుగుతున్న నష్టాన్ని వినతిపత్రం సమర్పించడం జరిగిందని, నవంబరు 1996 లో మాల మహానాడు మొట్ట మొదటి నిరసన ర్యాలీ నిర్వహించి ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఎస్సీలను చైతన్యవంతం చేయడమే కాకుండా శ్రీకాకుళం ఆడిటోరియంలో మాల మహానాడు బహిరంగ సభ నిర్వహించినట్లు గుర్తు చేశారు. అప్పటి రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు దివంగత పి.వి.రావు (హైదారాబాద్)ను అతిథిగా పిలిచి మాల మహానాడుకు పరిచయం చేయడం అతన్ని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. 2004లో ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. మాల మహానాడు అధ్యక్షుడిగా వ్యవహరించిన పివి రావు చనిపోయిన తర్వాత అడ్డగోలుగా మాల మహానాడుకు సంబంధం లేని వ్యక్తులు జాతీయ, రాష్ట్ర, జిల్లా మాల మహానాడు అధ్యక్షులుగా ప్రకటించుకుని ముక్కలు చింపిన విస్తరి చేశారని, విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తూ లక్షలాది రూపాయలు జీతాలు తీసుకొని, అడప దడప కార్యక్రమాలు చేస్తూ ఎటువంటి త్యాగాలు చేయకుండానే మాల మహానాడు పేరు చెప్పుకొని స్వార్థ రాజకీయాలకు అమ్ముడుపోయారని ధ్వజమెత్తారు. ఎస్సీల సంక్షేమం, హక్కుల కోసం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ఉద్యమాన్ని ఎటువంటి గ్రూపులు లేకుండా నడిపించే నాయకుడు వస్తే సహకరిస్తానని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చుండూరు, కారంచేడు స్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో మాల మహానాడు విజయ నగరం కన్వీనర్ ఎం.వీ. శివ, విశాఖ కన్వీనర్ కే.ఈశ్వర్ వీర కుమార్, భీమిలి మండలం అధ్యక్షుడు ప్రసాద్, బీ.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికల నిర్వహించాలని, ఈవిఎంలకు స్వస్తి పలికాలని దళిత, బహుజన సంఘాలు,పార్టీల నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని రామా టాకీస్ దరి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్ లో చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపకుడు సంగటి మనోహర్ మహాజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్.పి.ఐ జాతీయ ఉపాధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జె.వి. ప్రభాకర్,విదసం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు,అడ్వైజర్ ఎస్. ఆర్. వేమన, భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సుధాకర్, నవయానం బహుజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ, భీమ్ సేన వార్ ప్రధాన కార్యదర్శి వసంత రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.అధికార పార్టీ అధికార వ్యవస్థను అడ్డు పెట్టుకుని ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. గతంలో కూడా మన దేశంలో బ్యాలెట్ పేపర్ ఉండేదని పేర్కొన్నారు. గతంలో 40 వేల ఈవీఎంలు కనిపించలేదని అవి ఎలా ఎలా మాయమయ్యాయి అనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్నికల కమిషన్ నుండి సమాధానం లేదన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని మార్చేసి కుట్ర సాగుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించుకో వాలంటే రాజ్యా ధికారం కావాలని దళిత, బహుజన, మహాజన, లౌకిక పార్టీలన్నీ ఏకం కావాలని స్పష్టం చేశారు.

## సెబీ వద్ద డిఆర్హెచ్పి దాఖలు చేసిన పరమేసు బయోటెక్

విశాలాంధ్ర - విశాఖపట్నం : పరమేసు బయోటెక్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డి ఆర్ హెచ్ పి) మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)లో ఫైల్ చేసింది. పరమేసు బయోటెక్ భారతదేశంలో మొక్కజొన్న ఆధారిత ప్రత్యేక ఉత్పత్తుల యొక్క అతిపెద్ద తయారీదారులలో ఒకటి. విభిన్న ఉత్పత్తుల పోర్ట్ఫోలియోలో స్థానిక మొక్కజొన్న పిండి, సవరించిన మొక్కజొన్న పిండి, ద్రవ గ్లూకోజ్, మాల్టోడెక్స్ట్రిన్ పౌడర్ మరియు జెర్మ్, గ్లూటెన్, ఫైబర్, కార్న్ స్టీప్ లిక్కర్ మరియు సుసంపన్నమైన ఫైబర్ వంటి సహ-ఉత్పత్తులు ఉన్నాయి.సంస్థ రూ. 6,000 మిలియన్ల రూ. 600 కోట్ల వరకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా నిధులను సేకరించాలని యోచిస్తోంది.

## నామినేటెడ్ పదవుల్లో భీమిలి నియోజకవర్గం నాయకులకు నిరాశ...

విశాలాంధ్ర - పద్మనాభం : కూటమి ప్రభుత్వం శనివారం జాబితాలో రాష్ట్రంలో తెలుగు దేశం అంటేనే కంచుకోటగా ఉన్న భీమిలికి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులు ఏ ఒక్కరికి దక్కకపోవడం, స్థానిక ప్రజల్లో సర్వత్ర నిరసనలు రేకెత్తిస్తున్నాయి. జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గంలో లేని మెజార్టీ సుమారు 94 వేలు మెజార్టీ కల్పించారు. ఎంత టిడిపి పార్టీ మీద మక్కువగా ఉన్న ప్రజలు పార్టీ నాయకులు ఉన్నప్పటికీ నామినేటెడ్ పోస్టులు దక్కకపోవడంపై పార్టీ నాయకులు కూడా అసహనం వ్యక్తం చేస్తు న్నారని ప్రజలు ఊహాగానాలు, గత ప్రభుత్వం హాయం లో ప్రస్తుతం భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంట శ్రీనివాసరావు. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వంపై ఎటువంటి విమర్శలు వ్యతిరేకంగా ప్రెస్మీట్లో వంటివి, విమర్శలు లేకపోవడం, ప్రజా వేదిక కూల్చివేత చంద్ర బాబు నాయుడు అరెస్టు, విశాఖపట్నం జిల్లాలోని అయ్యన్నపాత్రుడు సబ్బం హరి వంటి వారి పైన పెట్టిన అక్రమ కేసులు వాటిపై స్పం దించక పోవడంతో ప్రస్తుతం కూటమి ప్రభు త్వంలో పెద్దగా ఆయన ఉనికి లేదు అని స్థాని కులు ఊహాగానాలు జోరుగా షికారు చేస్తు న్నా యి. కనీసం జిల్లాస్థాయి పదవులు కాక పో యినా నియోజకవర్గం స్థాయి పదవులైన దక్కు తాయో దక్కని ప్రజల్లో అపోహలు పెరుగుతున్నాయి.

# శబ్ధ కాలుష్యం కలిగిస్తే చర్యలు : సీపీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : శబ్ద కాలుష్యం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమీషనర్ శంఖబ్రాత బాగ్చిఅన్నారు. ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలకు బిగించిన మోడిఫై సైలెన్సర్లను తొలగించి రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు. విశాఖ జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనదారులు మోడీఫై సైలెన్సర్లు బిగించి సి కాలుష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక వాహనాల తనిఖి నిర్వహించి 181 మోడీఫై సైలెన్సర్లు బిగించిన ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి వాహనాల నుండి సైలెన్సర్ తొలగించి రోడ్ రోలర్ తో ధ్వంసం చేయించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాహన దారులు మోడీఫై సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుష్యం చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలుమార్లు మీడియా ద్వారా విన్నవించినా వాహనదారుల్లో మార్పు లేదని, అందుకే వాహనాలను సీజ్ చేసి మోడీఫై చేసిన సైలెన్సర్లను ధ్వంసం చేశామన్నారు. వాహనదారులు వాహనాలతో వచ్చిన సైలెన్సర్లను తీసుకువచ్చి వారి వాహనాలకు బిగిస్తే వాహనాలు విడుదల చేస్తామన్నారు. ఇటువంటి సైలెన్సర్లను వాడడం భారత మోటార్ వాహన చట్టం- 1988 లో సెక్షన్ 190 ప్రకారం నేరం, ఇందుకు గాను మూడు నెలల జైలు శిక్ష లేదా రూ.10,000/- లు వరకు (అక్షరాల పదివేల రూపాయలు వరకు) జరిమానా విధించడం జరుగుతుందనీ, మరియు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్సు ను మూడు నెలల పాటు సస్పెండ్ చేయబడుతుందని, ఇదే నేరం రెండవసారి చేసినట్లయితే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.10,000/- లు వరకు జరిమానా విధించడం తో పాటు సదరు వాహనాన్ని కూడా సీజ్ చేయడం జరుగుతుందనీ, మరియు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్సు ను మరో మూడు నెలల పాటు సస్పెండ్ చేయబడుతుందని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కేంద్రంలోని మెకానిక్ లతో సమావేశం నిర్వహించి ఎట్టి పరిస్థితుల్లో మాడిఫై చేసిన సైలెన్సర్లను ద్విచక్ర వాహనాలకు బిగించరాదని, అలా చేస్తే మోటార్ వాహనాల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రంగనాథుని భూమి దేవస్థానానిదే....

### తీర్పు వెల్లడించిన హైకోర్టు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనంద పురం మండలం అతి పురాతనమైన దేవస్థానం గుడిలోవ శ్రీ రంగనాథస్వామి దేవస్థానం పరిధిలో ఉన్న ఆనందపురం మండలం సర్వే నెంబర్ 69 లో ఏ 26 ఎకరాల 20 సెంట్లు భూమి దేవాదాయ, ధర్మా దాయ శాఖ గుడిలోవ శ్రీ రంగనాథ స్వామి దేవస్థానానికి చెందిన భూమిగా తీర్పు వెల్ల డించింది. అప్పట్లో దేవస్థానంకు వ్యతిరేకంగా 2 డబల్యు పి పిటీషన్ లు 15 సంవత్సరాల క్రిందట హై కోర్టులో దాఖలు చేశారు. సదరు రెండు కేసులను హైకోర్టు కొట్టి వేస్తూ ఈ భూమి శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం కు చెందినదిగా తీర్పు వెల్లడించింది .దీని విలువ సుమారుగా 60 కోట్లుగా ఉండొచ్చని తెలిపారు అలాగే ఈ కేసును వాదించిన ఎస్ వి ఎస్ ప్రసాద్ వర్మకు దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్ నానాజీ బాబు అభినందించారు. హైకోర్టు తీర్పు పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.